www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 14, ఆగస్ట్ 2024
పేజీలు: 04




# స్వచ్ఛదనం పచ్చదనంను కొనసాగించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో ఆపకుండా కొనసాగించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇటీవల జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో స్వచ్ఛదనం కార్యక్రమాన్ని ఇకముందు కూడా కొనసాగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందని సూచించారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శిస్తూ మిగతా 2లో..



## తిరుగుడు మశమ్మ వొళ్ళంతా కాలిన ఘటనలో పోలీసులు

# నిజాలు తేల్చాలి!

- ఆదివాసి చెంచు విద్యార్థుల వెట్టి చాకిరిపై ఐటిడిఎ నిఘా పెట్టి తీరాలి..
- ఆదివాసులు అంటే అంత అలుసా..?
- బ్రతుకులు మారుతాయి అనుకుంటే ఆగమైపోతూనై..
- కొల్లాపూర్ నియోజకవర్గంలో మరో సంఘటన..
- ప్రజాసంఘాల డిమాండ్

5లో





# విస్తృతంగా పాల సేకరణ కేంద్రాల ఏర్పాటే లక్ష్యం

2లో..

## విజయ డెయిరీ వరంగల్ డీడీ శ్రావణ్ కుమార్



నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...




# ఏఈఓ ప్రదీప్ ఆధ్వర్యంలో సోయాబీన్ సస్యరక్షణపై అవగాహన..

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి (పి.రంజిత్)-ఆగస్టు 13:** సోయాబీన్ పంట సాగులో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల గురించి ఈరోజు ఏరువాక కేంద్రం సంగుపేట శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ సరిత రంజోల్ గ్రామంలోని రాజు రెడ్డి సాగు చేస్తున్న ఆదిలాబాద్ సోయాబీన్ 15 రకం పంటను పరిశీలించి తగు యాజమాన్య పద్ధతుల గురించి తెలియపరిచారు ముఖ్యంగా ఈ రకం సోయా మిగతా రకాల తో పోల్చుకుంటే త్వరగా కోతకు వస్తుందని అదేవిధంగా కాయ పరిమాణం గింజ నాణ్యత కూడా బాగుంటుందని తెలియపరిచారు అనంతరం టమాట గోబి పంటలను పరిశీలించి సస్యరక్షణ చర్యల మెలకువలు తెలియపరిచారు అనంతరం మామిడి తోటల్లో కత్తిరింపులు తప్పనిసరిగా చేసుకోవాలని మామిడి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ రైతులు రాజు రెడ్డి ఫిరోజ్ రాజు వెన్నెల తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ

**- పనులు పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్**
**- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు**

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (జహీరాబాద్ టౌన్):** జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ పారిశుద్ధ్య పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వచ్ఛదనం -పచ్చదనం" కార్యక్రమంలో కమిషనర్ తనదైన రీతిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పచ్చదనం పరిశుభ్రత గురించి కాలనీవాసులకు అవగాహన కల్పిస్తున్నారు. సమస్య తెలుసుకొని ఎప్పటికప్పుడు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు.కమిషనర్ పని తీరు పరిశుభ్ర సిబ్బంది పనుల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి గారితో పాటు పారిశుద్ధ్య అధికారులు సంధ్య ,రవీందర్ రెడ్డి, పెంటన్న తదితరులు పాల్గొన్నారు.






# స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమాన్ని కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)
ఎక్కడా చెత్తా చెదారం లేకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైతే గ్రామ పంచాయతీ నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఇందిర మహిళా శక్తి కింద షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రాంతాల్లో ఇంకా ఎవరైనా స్వయం సహాయక బృందాలు సభ్యత్వం లేని వారిని గుర్తించి సభ్యత్వం చేర్పించాలని సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు శిక్షణ ఇచ్చి చిన్నచిన్న పరిశ్రమలు నెలకొల్పే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఆగష్టు 5నుండి 9వరకు నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని బాగా నిర్వహించిన మండలాలకు, గ్రామ పంచాయతీలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలు ఇవ్వాల్సిందిగా సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లాలో జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం వివరాలు వెల్లడించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, ఫ్రై డే-డ్రై డే కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆదేశించారు. చెత్తను రోడ్డు పైన, బయట పడేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని డిపిఓను ఆదేశించారు. గ్రామ రహదారి పొడవునా, లే అవుట్ ఖాళీ స్థలంలో మొక్కలు నాటించాలని ఆదేశించారు. మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ఇచ్చి యూనిట్లు నెలకొల్పే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, జెడ్పి సీఈవో యాదయ్య, డిపిఓ, రమణమూర్తి, అడిషనల్ డిఆర్‌డిఓ నాగేంద్ర, జిల్లా వైద్యశాఖ తరపున డాక్టర్ సాయినాథ్ డిఎల్పిఓ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా పాల సేకరణ కేంద్రాల ఏర్పాటే లక్ష్యం

**విజయ డెయిరీ వరంగల్ డీ డీ శ్రావణ్ కుమార్**

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్టు 13:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో విస్తృతంగా పాల సేకరణ కేంద్రాల ఏర్పాటు లక్ష్యమని విజయ డెయిరీ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె. శ్రావణ్ కుమార్ తెలిపారు. మండల శివారు వెలికట్ట గ్రామ పరిధిలోని పాలశీతలీకరణ కేంద్రాన్ని మంగళవారం విజయ డెయిరీ డీడీ సందర్శించారు. పాల కేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన పాడి రైతుల సమావేశంలో పాల ఉత్పత్తి పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పాలశీతలీకరణ కేంద్రం భూములు అన్యాక్రాంతం, ఆక్రమణలకు గురవుతున్నాయని, స్థలాల రక్షణకై చుట్టూ ప్రహరీ నిర్మించాలని చైర్మన్ సమ్మయ్య డీడీని కోరారు. అనంతరం పాలకేంద్రం భూములను డీడీ పరిశీలించారు. పలువురు పాలకేంద్రం భూమిలో రాళ్లు నాటడంపై చైర్మన్, సిబ్బందితో మాట్లాడారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పాలకేంద్రం భూమిలో ప్రహరీ ఏర్పాటుకు కృషి చేస్తామని డీడీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాల ఉత్పత్తిలో దేశం ప్రథమ స్థానంలో ఉందన్నారు. పాడి రైతులను ప్రోత్సహించేందుకు విజయ డెయిరీలో పాలు విక్రయించే వారికి లీటరుకు నాలుగు రూపాయల ఇన్‌సెంటివ్ పెంచామని తెలిపారు. పాల సేకరణలో తొర్రూరు ను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతీ రైతు రెండు గేదెలు పెంచుకుంటే ఉపయోగకరంగా, ఆర్థికంగా లబ్ధిపొందవచ్చని అన్నారు. గ్రామ స్థాయి నుంచి పాల సేకరణకు పాలమిత్రలు కృషి చేయాలన్నారు. విజయ డెయిరీలో దళారుల పాత్ర ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. ప్రతి సంఘంతో సమాచార మార్పిడి చేసుకుంటూ ఉత్పత్తిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఉన్న పాల సేకరణను 100 శాతం పెంచేందుకు ప్రణాళికలు రచించి అమలు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రైవేటు డెయిరీలకు దీటుగా విజయ డెయిరీ ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పాలు పోసిన రైతులకు 15 రోజులకోమారు పేమెంట్ ఇప్పించాలని, మిల్క్ టెస్టింగ్ అనలైజర్లు ఇవ్వాలని, పాలకేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మించాలని, దాణా బస్తాలు, మినరల్ మిక్చర్ అందించాలని, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులకు హెల్త్ క్యాంపు నిర్వహించాలని డిడిని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, మేనేజర్ హనుమంతు, ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సభ్యుడు శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# డబ్ల్యూసిసిఎం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**- ఉత్తమ ర్యాంకర్లను అభినందించిన ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి డబ్ల్యూసిసిఎం డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు పిజి సెట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ గుండ్ల లక్ష్మారెడ్డి అన్నారు. ర్యాంకులు సాధించిన వారిలో పి.అస్మా జువాలజీలో 18, బయోటెక్నాలజీలో 60, హేమలత గౌరీ ఇంగ్లీష్ లో 135, మైక్రో బయాలజీలో 384, శివ కుమార్ ఎంటిఎం 57, మేఘన 338 ఎం.కామ్, సాయి అంకిత మాస్టర్ ఆఫ్ హ్యూమన్ రీసెర్చ్ 161 జ్యోత్స్నా రాణి బయోటెక్నాలజీ లో 522 ర్యాంకులు సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో వారికి కళాశాల అధ్యాపక బృందంతో శాలువా కప్పి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శివకుమార్ ప్రతిమ కరుణాకర్ బాలరాజు లక్ష్మణ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తప్పిపోయి వచ్చిన బాలున్ని సురక్షితంగా బాలసధన్ లో చేర్చిన ఎస్ ఐ. ఇందిర

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఆగస్టు 13:
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణానికి గుర్తుతెలియని బాలుడు రావడంతో విధుల్లో ఉన్న పోలీసులు బాబు సమాచారం కనుగొని స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. బాలుడి వివరాలను తెలుసుకున్న స్థానిక ఎస్సై ఇందిర బాలుని పేరు నరసింహ, తల్లి పద్మ బాబు అడ్రస్ ఖిల్లా ఘన్పూర్ గ్రామమని చెప్పాడని ఎస్ఐ తెలిపారు. దీనితో ఖిల్లా ఘన్పూర్ పోలీసులకు సమాచారం అందించినట్లు ఎస్సై అన్నారు. బాలుని రక్షణ కోసం పట్టణంలోని బాలసదనలో రెండు జతల కొత్త బట్టలను ఇప్పించి బాలసదన్ ఇన్చార్జికి బాలుడిని సంరక్షణ నిమిత్తం అప్పజెప్పారు. బాలుడికి సంబంధించిన బంధువులు కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే అచ్చంపేట పోలీస్ స్టేషన్ లో 9494885326 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని ఎస్సై సూచించారు.

## హిందూ సంఘాల ఐక్యవేదిక సమావేశం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఆగస్టు 13:



బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఈనెల 17వ తేదీన హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అచ్చంపేట బందుకు పిలుపునివ్వడం జరుగుతుందని హిందూ సంఘాల ఐక్యవేదిక ద్వారా ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని హిందూ సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఆగస్టు 17వ తేదీన అచ్చంపేట బందు కు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సమావేశంలో నిర్ణయించుకోవడం జరిగింది. కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రటరీ యాదయ్యకి వీడ్కోలు

ఆగస్ట్ 13
ఫోకస్ న్యూస్ ప్రతినిధి నారాయణఖేడ్



ఈ రోజు హంగీరగా B గ్రామ పంచాయతీ లో, బదిలీ పై వెళ్లిన, పంచాయతీ సెక్రటరీ యాదయ్యని వీడ్కోలు చెబుతూ,,మరియు, నూతనంగా వచ్చిన రాములుని సాదరంగా ఆహ్వానించి సన్మానాం చెయ్య డం జరిగింది, ఈ కార్యక్రమంలో హంగీరగా బి గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగింది

# చిల్డ్రన్ ఫ్రెండ్లీ కార్నర్ ఆఫీసు ప్రారంభం



### పాల్గొన్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ డాక్టర్ జితేంద్ర ఐ.పీ.ఎస్, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ ) ఆగస్టు :13
సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చిల్డ్రన్ ఫ్రెండ్లీ కార్నర్ అను ఆఫీసును సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్ పక్కన గౌరవనీయులు



తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉన్నత అధికారి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ శ్రీ డాక్టర్ జితేంద్ర ఐ.పీ.ఎస్, గార్లు. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా సదాశివపేట పోలీస్ స్టేషన్ మరియు పోలీస్ పార్కును పరిసర ప్రాంతాలను సందర్శించి మొక్కలను నాటనైనది. ఈ కార్యక్రమములో ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మల్టీ జోన్ 2 తెలంగాణ స్టేట్ శ్రీ వి. సత్యనారాయణ ఐ.పీ.ఎస్ గారు మరియు సంగారెడ్డి జిల్లా పోలీస్ ఉన్నత అధికారి శ్రీ సి.హెచ్ రూపేష్ గారు ఐ.పి.ఎస్ మరియు సంగారెడ్డి సబ్ డివిజన్ మరియు సర్కిల్ ఉన్నత అధికారులు పాల్గొనడం జరిగింది.

# దాతల సహకారంతో ప్రాథమికోన్నత పాఠశాల ముందు బాట

### - విద్యార్థులకు చేయూతనందిస్తున్న దాతలు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 13:
అచ్చంపేట మండల పరిధిలోని పలకపల్లి గ్రామంలో ఉన్న యుపిఎస్ పాఠశాల అభివృద్ధి కొరకు గ్రామస్తులు విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేస్తూ... ప్రాథమికోన్నత పాఠశాల ముందు బాటలో నడిచేందుకు గ్రామస్తులు ముందుకోస్తున్నరు. మంగళవారం విద్యార్థులకు అవసరమైన బూట్లు, ప్లేట్స్, ప్రొజెక్టర్ స్క్రీన్, టై, బెల్టులు, బ్యాడ్జీ వస్తువులు పలువురు దాతలు అందజేశారు. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో వారికి మా వంతు



బాసటగా నిలుస్తున్నందుకు మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని దాతలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ద్యూటీ గా ప్రభుత్వ పాఠశాలలు నడిపేందుకు మా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని విద్యార్థులకు చేతనందిస్తున్న దాతలతో స్కూలు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. విద్యార్థులకు చేయూతనందిస్తున్న దాతలకు హెడ్మాస్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు సహాయాన్ని అందించిన దాతలు గుజ్జా రాజ వర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి గొల్ల తిరుపతయ్య, గుజ్జ బాల్ రెడ్డి, వల్లపు దివ్య, సత్యనారాయణ, సంతోష్ రెడ్డి, వీరమొల్ల రాములు, కంది శ్రీశైలంలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఉపాధ్యాయులు బిల్ కిస్, తిరుపతయ్య గౌడ్, కల్పన, శేఖర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

### ఎస్ ఆర్ డి జి స్కూల్ డి.జి.యం జి.లక్ష్మన్ రావు




మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) - ఆగష్టు 13 :
స్థానిక యస్.ఆర్.డీ.జి పాఠశాలలో బాలికల మరియు బాలుర విభాగాలలో స్కూల్ క్యాబినెట్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పాఠశాలల అకడమిక్ హెడ్.డి.జి.ఎం శ్రీమతి లక్ష్మీ ప్రసన్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా డి.జి.యం జి.లక్ష్మణరావు పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని అన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ పుట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ఓటు విలువను తెలుసుకుని భవిష్యత్తులో మంచి బావి భారత పౌరులుగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు తమ ఓటు వినియోగించుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టి విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాపోలు రవి, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మహమ్మద్ మునిర్, వెంకటరమణ, రామకృష్ణ, ప్రీతి, భవ్య, సరస్వతి, నస్రిన్, శ్రావణి, లక్ష్మారెడ్డి, సుధా, నేహా, జ్యోత్స్న, వాణి, వసంత, భవాని, తేజస్విని, అనిత, పుష్పలత, మామిడి శిరీష, చల్ల శిరీష, మునీర్, శివ కృష్ణ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వివాహంలో పాల్గొన్న గుజ్జపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్

ఫోకస్ న్యూస్ (ప్రతినిధి) నారాయణఖేడ్

ఆగస్ట్ 13
వివాహ వేడుకల్లో పాల్గొన్న గుజ్జపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు చైర్మన్ గుజ్జపు మచ్చేందర్. నిజాంపేట్ మండలం నాగధర్ గ్రామం రామచంద్ర తండా కి చెందిన హరి సింగ్ నాయక్ కుమారుని వివాహంలో పాల్గొన్న గుజ్జపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ గారు ఈ కార్యక్రమంలో నాగలిగిద్ద తాజా మాజీ ఎంపీపీ పండరి యాదవ్ , తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి , గుర్రపు శ్రీను, పండరి, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు

నేటి ఫోకస్ న్యూస్
బుధవారం 14, ఆగష్టు 2024

# పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి





## - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, నేటి ఫోకస్ న్యూస్ / ఆగష్టు 13:

నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహా తేజ రైస్ మిల్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ వారు 250 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో భవిష్యత్తులో జరగబోయే పర్యావరణ మార్పులకు, కాలుష్య నియంత్రణ కు ముందుగానే అడ్డుకట్ట వేసేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని నిర్ణయించుకున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు 20 వేల మొక్కలను నాటుతామని ముందుకు వచ్చారు. అందులో భాగంగా ప్రతీ రైస్ మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలను నాటడం జరుగుతుంది. అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో కుల, మత, వర్గ, పార్టీ విభేధాలు లేకుండా ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి మొక్కలు నాటి భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని కాలుష్య రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని అన్నారు.

## పావురాల గూడులో నాగుపాము

### -నాగుపామును బంధించి తిరిగి అడవిలోనికి వదిలేసిన ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఆగస్టు 13:



వందిరం పట్టణం లోని ఎస్సీ కాలనీ సమీపంలో అత్యంత విషసర్పం నాగు పాము ప్రవేశించగా చుట్టూ చిన్న పిల్లలు మహిళలు ఉండటంతో భయబ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం నిర్వాహకుడు స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణకు తెలియజేయగా. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అత్యంత చాకచక్యంగా నాగుపామును బంధించి తిరిగి అడవిలోనికి వదిలివేశారు. చుట్టూ చిన్న పిల్లలతో ఉంటున్న కుటుంబం ఒక్కసారిగా నాగుపామును చూసేసరికి పెద్దవారు సైతం భయబ్రాంతులకు గురి కాగా అప్పటికే నాలుగు పావురాలను రెండు కోళ్లను కరిచి చంపిన నాగుపామును చాకచక్యంగా దోర్నాల రామకృష్ణ బంధించటంతో అందరూ ఊపిరి పీల్చుకొని ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీబీ పేట్ పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్



(ఫోకస్ న్యూస్ ప్రతినిధి )సిర్గాపూర్ అగస్ట్ :13

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్ జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాలను మంగళవారం డిప్యూటీ డీఎంహెచో డాక్టర్ సంధ్యారాణి సందర్శించారు. స్థానికంగా విద్యార్థులకు హెల్త్ చెకప్ చేశారు. డిప్యూటీ డీఎంహెచో మాట్లాడుతూ.. నిన్న ఫుడ్ పాయిజన్ వల్ల 24 మంది అస్వస్థకు గురవగా వారికీ వైద్య చికిత్సలు అందించి నయం చేశామని అన్నారు. ఇందులో 20 మంది విద్యార్థులకు డిశ్చార్జ్ చేశామని, మరో నలుగురి పరిస్థితి ఆరోగ్యంగా ఉందన్నారు. ఆమెతో పాటు సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రతిభ, శ్రీనివాస్ ఎం.ఎల్.హెచ్.పి, చంద్రశేఖర్ ఎంపీహెచ్ఈఓ, హెచ్ఏలు భాస్కర్, రామచందర్, జయ ఏఎన్ఎం,సుజాత ఆశవర్కర్,తదితరులు ఉన్నారు.

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 13:



బోనకల్ మండల కేంద్రంలో ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది. ఈ కార్యక్రమంలో మండలంలోని ఇరిగేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగినది వారికి రావలసిన యూనిఫాం ఇళ్ల స్థలాలు ఇప్పించడం గురించి తీర్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరి రమణారెడ్డి ,శ్రీనివాస్రావు జాయింట్ సెక్రెటరీ దుప్పటి వెంకటేశ్వర్లు,ఆర్గనైజింగ్ సెక్రటరీ సైదులు పబ్లిసిటీ సెక్రటరీ సురేష్ గౌరవ అధ్యక్షులు శ్రీ ఎం వెంకటి మరియు నాగేశ్వరావు పాల్గొనీ ప్రసంగించారు. ఈ కార్యక్రమం అనంతరం మధిర డివిజన్ నుండి ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ రామకృష్ణ డి ఈ తమ్మవరపు వెంకటేశ్వర్లు. ఏఈ కూరపాటి రాజేష్, కార్యాలయ సిబ్బంది అహ్మద్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.



## రూ.14 లక్షల 40 వేల 500 సి.యం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఎం.సీ కోటి రెడ్డి

మిర్యాలగూడ, నేటి ఫోకస్ న్యూస్ / ఆగష్టు 13 :



మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన 41 మంది అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది సి.ఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారికి 14 లక్షల 40 వేల 500 రూపాయలు మంజూరయ్యాయి. ఇట్టి చెక్కులను మంగళవారం మిర్యాలగూడ పట్టణము హౌసింగ్ బోర్డు మ్మెల్సీ కార్యాలయం నందు ఎమ్మెల్సీ ఎం.సీ కోటి రెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమములో బి.ఆర్.యస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం సందర్భంగా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) ఆగష్టు 13:



శ్రావణమాసం రెండో మంగళవారం సందర్భంగా అమ్రాబాద్ మండలం తిరుమలపురం గ్రామంలో ఉన్న ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమలాపూర్ గ్రామంలో వెలసిన ఎల్లమ్మ తల్లి ఎంతో మహిమగల దేవత కావడం పట్ల ప్రతి మంగళవారం ఉమ్మడి అమ్రాబాద్ మండలం నుండే కాకుండా అచ్చంపేట నియోజకవర్గం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకుని వెళ్తుంటారు. దిన దినంగా ఆలయ అభివృద్ధి చెందడం పట్ల భక్తులు ప్రతి మంగళవారం కోళ్లు, మేక పొట్టేళ్లు తీసుకొచ్చి కందుల చేసి అమ్మవారికి నైవేద్యం పెడతారు. మంగళవారం అచ్చంపేట, అమ్రాబాద్ మండలాల నుండి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సంబు వెంకట రమణతో పాటు మరి కొంతమంది ఆర్యవైశ్యులు ఉన్నారు.

# తిరుగుడు మశమ్మ వొళ్ళంతా కాలిన ఘటనలో

# పోలీసులు నిజా నిజాలు తేల్చాలి!

- ఆదివాసి చెంచు విద్యార్థుల వెట్టి చాకిరిపై ఐటిడిఏ నిఘా పెట్టి తీరాలి
- ఆదివాసులు అంటే అంత అలుసా..?
- బ్రతుకులు మారుతాయి అనుకుంటే ఆగమైపోతూనై
- కొల్లాపూర్ నియోజకవర్గంలో మరో సంఘటన
- ప్రజాసంఘాల డిమాండ్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి పోకస్న్యూస్)–చారకొండ వెంకటేష్, ఆగస్టు 13:

నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని ముక్కిడి గుండం గ్రామంలో ఆదివాసీ చెంచు మహిళ తిరుగుడు మశమ్మ అనుమానాస్పదంగా వొళ్ళంతా కాళిన సంఘటనలో నాగర్ కర్నూలు జిల్లా పోలీసులు విచారణ జరిపించి నిజా, నిజాలు తేల్చాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అచ్చంపేట నియోజకవర్గ అమ్రాబాద్ మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ.. ముక్కిడి గుండంలో గత పది రోజుల క్రితం ఆదివాసీ చెంచు మహిళ తిరుగుడు మశమ్మ వొళ్ళంతా కాలిపోయి, ప్రస్తుతం జిల్లా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని తెలుసుకుని కులనిర్మూలనా పోరాట సమితి జిల్లా కన్వీనర్ ముద్దునూరి లక్ష్మీనారాయణ, జిల్లా కో కన్వీనర్ మంతటి పర్వతాలు, పౌర హక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క బాలయ్య, జిల్లా కోశాధికారి కృష్ణయ్య, సహాయ కార్యదర్శి కలకొండ రాములు, సభ్యులు బియ్యని వెంకటేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల అంబయ్యలు కలిసి నిజనిర్ధారణ బృందంగా ఏర్పడి బాధిత మహిళను, ఆమె బందువులను, ముక్కిడిగుండం గ్రామస్తులను కలిసి వివరాలు సేకరించమని తెలిపారు. సేకరిస్తున్న సందర్భంలో ఆసక్తికరమైన కొన్ని నిజాలు తెలిసాయన్నరు. గ్రామానికి చెందిన తిరుగుడు మశమ్మ అనే ఆదివాసి చెంచు మహిళను అదే గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన కురుమగొల్లకు చెందిన వారు వెట్టిచాకిరి కింద జీతం కుదుర్చుకున్నారనీ తెలిపారు. అదే విధంగా మశమ్మ పిల్లలను కూడా ఓరే శివయ్య, సాయికృష్ణ, గొల్ల బాబులు వెట్టిచాకిరి కింద పని చేయించుకుంటున్నరాన్నరు.

మశమ్మ, వెంకటయ్య దంపతులకు 12 మంది సంతానం వారిలో పౌష్టికాహారం లేక రక్తహీనతతో ముగ్గురు పిల్లలతో పాటు భర్త అనుమానాస్పదంగా చనిపోయారనీ, తన పెద్ద కొడుకు పెళ్లి చేసుకుని హైదరాబాదులో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడని మిగతా ఐదుగురు మైనరు కావడంతో ముక్కిడిగుండం గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓరే శివయ్యగొల్ల సాయికృష్ణ,గొల్ల బాబుల దగ్గర వెట్టి చాకిరి చేస్తున్నారని ఆరోపించారు. యజమానుల జొన్నచేను దగ్గర కావాలి కాస్తూ,చలిమంట కాపు కొని అలాగే నిద్రించడం వలన ఆ నిద్రమత్తులో నెగడులోకి జారిపడీ కాలిపోయిందని బాధితురాలు చెప్పింద న్నారు. కాదమ్మా నిన్ను ఎవరో కాలపెట్టారు అంట కదా అని తెలుసుకోవడానికి ప్రయత్నం చేయగా మొఖం మార్చుకొని అటువైపు తిప్పి మౌనం వహించిందన్నారు. అసలు ఏమైందో చెప్పమ్మా... నీకు న్యాయం చేపిస్తాము, నిన్ను ఎవరైనా చంపుతారని బెదిరిస్తున్నారా? వాళ్లే నిన్ను ఇట్లా కాలబెట్టినారా? నిన్ను చంపేసి, నీకున్న 3 ఎకరాల 5 గుంటల వ్యవసాయ భూమిని లాక్కొని నీ అయిదుగురు సంతానాన్ని శాశ్వతంగా వెట్టిచాకిరి చేయించుకోవాలన్న కుట్రతో నిన్నీ ఈ విధంగా చేశారని మాకు తెలుస్తుందని ప్రశ్నించగా ఏడుపు ముఖంతో మౌనంగా ఉండిపోయింది. ఈ క్రమంలో గత మూడు నెలల క్రితం ఇదే నియోజకవర్గంలోని మొలచింతలపల్లి గ్రామానికి చెందిన కాట్రాజు ఈశ్వరమ్మ ఘటన మరువకముందే, మమ్మల్ని ఎవ్వరు ఏం చేయలేరన్న ధీమాతో, అన్యం పుణ్యం ఎరగని అమాయక ఆదివాసి చెంచు విద్యార్థులను, బడులలో ఉండాల్సిన పిల్లలను తమ దగ్గర వెట్టిచాకిరి చేయించుకుంటూ నరకం చూపిస్తున్నారని వారు మండిపడ్డారు. ఆదివాసులపై జరుగుతున్న దాడులపై ప్రశ్నించే నాధుడే కరువయ్యాడన్నారు. కాట్రాజు ఈశ్వరమ్మను చిత్రహింసల పాలు చేసిన సంఘటనలో ప్రధాన కారకుడైన బండి శివుడును అరెస్టు చేయకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు పక్క గ్రామాలల్లో ఈ విధమైన దారుణ మారణకాండలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం ఇప్పుడు బండి వెంకటేష్ తండ్రి బండి కృష్ణయ్య దగ్గర దాసరి చిన్న బయన్న 11 అనే చెంచు బాలుడుని వెట్టిచాకిరి చేయించుకుంటున్నాడని వారు తెలిపారు. మశమ్మ అన్న కొడుకు అయినటువంటి లింగస్వామి నిరక్షరాశుడు. కొల్లాపూర్ పోలీస్ స్టేషన్లోకి వెళ్లి సార్ నేను చెప్తున్నా ఫిర్యాదు తీసుకోండి నాకు చదువు రాదు అంటూ పైన జరిగిన సంఘటనలన్నీ కొల్లాపూర్ పోలీస్ స్టేషన్లో చెప్పడం జరిగిందన్నారు. తప్పుదారి పట్టించాలనుకుంటున్న కొల్లాపూర్ పోలీసులు లింగస్వామి చెప్పిన అన్ని విషయాలు దరఖాస్తులో చేర్చకుండా? కొన్నిటిని మాత్రమే చేర్చి తప్పుడు యాఫ్ ఐ ఆర్ రాశారన్నారు. మాటలతో చెప్పిన విషయాలు తప్పుదారి పట్టించి లింగస్వామి ఏమి చెప్పలేదని దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారు. కేసును కూడా నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ప్రజా సంఘాల నేతలు ఆరోపించారు. వెంటనే తిరుగుడు మశమ్మ కాలిన సంఘటనలో క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించి చెంచు విద్యార్థులను తమ ఆధీనంలో ఉంచుకొని గొర్రెలను కాపిస్తూ, వెట్టిచాకిరి చేయించుకుంటున్న వారి ముగ్గురిని ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ కింద, వెట్టిచాకిరి చట్టం కింద నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపించినట్లయితే మళ్లీ ఇట్లాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయనానారు. మశమ్మకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి నాణ్యమైన చికిత్స అందించాలని వారు కోరారు. బాధితురాలి కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్ గ్రేసియా అందించాలన్నారు. ఆమేను, ఆమె పిల్లలను వెట్టిచాకిరి నుండి విముక్తి చేసి, వారు తమ ఇంటి దగ్గర నివసించడానికి తగిన ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



### పట్టించుకోని ఐటీడీఏ అధికారులు..

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అమాయక చెంచు విద్యార్థులను వెట్టిచాకిరి చేయించుకుంటూ,తమ బాల్యాన్ని నాశనం చేస్తున్నటువంటి అగ్రకుల మనువాదుల మీద చర్యలు తీసుకోకుండా వాళ్లకు వత్తాసు పలుకుతున్నటువంటి సంఘటనలు చాలా ఉన్నాయని ప్రజా సంఘాల నేతలు ముక్తకంఠంతో అంటున్నారు. చెంచుల పాదయాత్ర సందర్భంగా వారితో చర్చించి మీ డిమాండ్లు మొత్తం రెండు నెలలలోపరిష్కరిస్తానని ఐటిడిఎ పిఓ మాట ఇవ్వడం జరిగిందన్నారు. దాదాపు 20 డిమాండ్లలో ప్రధానమైన డిమాండ్లు మా భూమికి పట్టాలు ఇవ్వాలని, మా చెంచు పిల్లలు అన్యాయంగా ఇతరుల ఆధీనంలో వెట్టిచాకిరి చేస్తున్నారని, వారిని వెంటనే విడిపించి చదువు చెప్పించాలని, ఆ డిమాండ్ స్పష్టంగా పొందుపరిచారు అన్నారు. మీ డిమాండ్లు న్యాయ మైనవి మొత్తం పరిష్కరిస్తానని చెప్పిన పిఓ ఏమి పట్టనట్లుగా ఇప్పుడు వ్యవహరించడం వల్లనే ఇలా ముక్కిడిగుండం లాంటి ప్రాంతాలలో చెంచు విద్యార్థులు వెట్టిచాకిరి చేస్తున్నారని అన్నారు. విషయాన్ని ప్రజా సంఘాల తరపున మేమందరం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఇప్పటికైనా ఐటీడీఏ అధికారులు స్పందించి ప్రతి గ్రామంలో చెంచు జనాభాను లెక్కించి చెంచు పిల్లలు ఏ స్కూల్లో చదువుతున్నారో ఎక్కడ పని చేస్తున్నారో పూర్తి స్థాయిలో విచారణ జరిపించి వెట్టిచాకిరి చేస్తున్నటువంటి చెంచు విద్యార్థులను విడిపించి వారికి విముక్తి చేసి ఆశ్రమ పాఠశాలలో చదివించాలని డిమాండ్ చేశారు. ప్రజావ్యతిరేక పాలన పోయి, ప్రజాపాలన వచ్చిందని ప్రజలందరూ సంబరపడుతున్న ఈ తరుణంలో ఇలా చెంచు మహిళలను పచ్చికారం దంచి చెప్పరానిచోట పెట్టి, వేనక డీజిల్ పోసి అంటుపెడుతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. చెంచు జాతిపై దయ తలచి ప్రస్తుత ప్రభుత్వం, ఐటిడిఏ అధికారులు, అమాయక ఆదివాసి చెంచు యువకులకు, చెంచు మహిళలకు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆదుకొని, అగ్రకులాల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

## ప్రమాద బీమా దరఖాస్తు గడువు పొడిగింపు

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)–ఆగస్టు 13:



ఈ– శ్రమ్ కార్డు లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అందించే ప్రమాద బీమా దరఖాస్తు గడువును ఈనెల 31 వరకు పొడిగించినట్లు తొర్రూరు సహాయ కార్మిక శాఖ అధికారి బి.రవి తెలిపారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని సహాయ కార్మిక శాఖ కార్యాలయంలో ప్రమాద బీమా దరఖాస్తు వివరాలు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వెల్లడించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పథకంలో (31 మార్చి 2022 వరకు) నమోదైన అసంఘటిత రంగ కార్మికులు కేంద్ర ప్రభుత్వ ప్రమాద బీమా దరఖాస్తులు తొర్రూరు లోని కార్మిక శాఖ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులు మరణించినా, శాశ్వత వైకల్యం చెందినా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రమాద బీమా అందుతుందన్నారు. కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.2 లక్షలు, శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ.1లక్ష ఎక్స్ గ్రేషియా అందుతుందన్నారు. అసంఘటిత రంగ కార్మికులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## శభాష్ పోలీస్..

- పెబ్బేరు పోలీసుల సేవలకు జిల్లా ఎస్పీ అభినందనలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రాణాలకు తెగించి దొంగలను పట్టుకుని పోలీసు స్టేషన్ కు తరలించిన పెబ్బేరు పోలీసుల సేవలు శభాష్ అంటూ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి బస్టాండ్ సమీపంలో ఇద్దరూ వ్యక్తులు షాపులో చొరబడి దొంగతనానికి ప్రయత్నిస్తుండగా మరో వ్యక్తి బయట కాపలా ఉండి వచ్చి పోయే వారిని గమనిస్తూ ఉండగా అదే సమయంలో పెట్రోలింగ్ పోలీసులు అనుమానాస్పద వ్యక్తిని వెంబడించి షాపును గమనించగా షాపులో దూరిన ఇద్దరు వ్యక్తులను పట్టుకొని పోలీసు స్టేషన్ కు తరలించి విచారించగా నేరం ఒప్పుకున్నారు. ఈ మేరకు విధి నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ రాములు నాయక్, కానిస్టేబుల్ రవికుమార్, హొంగార్డు కరుణాకర్ గౌడ్, డ్రైవర్ మహేష్ లు ఎంతో చాకచక్యంగా ప్రాణాలను ఫణంగా పెట్టి వారిని పట్టుకున్నారని ఎస్సై జిల్లా ఎస్పీకి ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. దీంతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ స్పందిస్తూ పోలీసు సిబ్బందిని జిల్లా పోలీసు కార్యాలయానికి పిలిపించి ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ తేజావత్ రామదాసు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని, ఆర్ ఐలు అప్పలనాయుడు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...



## హర్‌ఘర్ తిరంగాలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

- తమ తమ ఇండ్లపై జాతీయ జెండాను ఎగురవేయా: జన్యావుల రామకృష్ణ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 13:**

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలంతా తమ తమ ఇండ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని, కంటోన్మెంట్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ జన్యావుల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అలాగే ఈ సంవత్సరం కూడా కంటోన్మెంట్ వాసులు పెద్ద ఎత్తున తమ ఇంటిపై గర్వంగా జాతీయ జెండాలను ఎగురవేసి స్వతంత్ర వేడుకల్లో భాగం అవ్వాలని సూచించారు. అలాగే జాతీయ పథకానికి భంగం కలగకుండా కాపాడాలని పేర్కొన్నారు.




## ప్రతి ఇంటిపై జెండా ఎగర వేయాలి

**పెద్ద వంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 13**

ఈరోజు పెద్దవంగర మండలంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది దీనిలో బీజేవైఎం మానుకోట జిల్లా కార్య నిర్వాహన నిర్వహణ అధికారి కొయ్యాడు ముఖేష్, మానుకోట జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము, పెద్ద వంగర బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్, పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ కాజు భాస్కరాచారి, బీజేవైఎం బిజెపి నాయకులు ఆనంద్, శంకర్ ,శ్రీకాంత్ అన్వేష్, వీరస్వామి ,రంజిత్, ప్రశాంత్, సంతోష్, దాసు, రవీందర్ పాల్గొన్నారు.

## మాదుగులపల్లి మండల విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

- ఎమ్‌జెఎఫ్ మండల ఉపాధ్యక్షుడు చిట్యాల సురేందర్

**మాదుగులపల్లి, (నేటి ఫోకస్ న్యూస్) ఆగస్టు 13 :**

మాదుగులపల్లి మండలంలో గత పది సంవత్సరాలుగా పనిచేస్తూ, మండలం లోని, ఎన్నో ప్రజా సమస్యలను, ప్రభుత్వం దృష్టికి, ఇటు అధికారుల దృష్టికి, తీసుకు వెళుతూ, ఎలాంటి జీతాలు లేకున్నా. నిత్యం ప్రజా సమస్యల పట్ల, ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మధ్య వారధిలను అందిస్తున్న. పత్రిక విలేకరు లకు మండల కేంద్రంలో ఇంటి నిర్మాణం కోసం, స్థలాలు కేటాయించాలని, అధికా రులకు ప్రజా ప్రతినిధులను అందుకు సహకరించాలని, (ఎమ్‌జెఎఫ్) మాదిగ జర్న లిస్ట్‌ల ఫోరం. మండల ఉపాధ్యక్షుడు చిట్యాల సురేందర్ పత్రికా సమావేశం ద్వారా అధికారులను కోరడం జరిగింది.






# ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ :**

ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టిన మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేసి ఆక్సిజన్ ప్లాంట్ ను వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం వనపర్తి ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి భవనం పరిసరాలతో పాటు శవాగారం, కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఆక్సిజన్ ప్లాంట్, స్టాఫ్ రూమ్, పాథాలజి గదులను పరిశీలించారు. ఇప్పటికే మంజూరు అయిన మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని, అదేవిధంగా శ్రీ భారత్ ఫార్మా ద్వారా ఏర్పాటు చేస్తున్న నూతన ఆక్సిజన్ ప్లాంట్ పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పనులు నాణ్యతతో చేయాలని,



మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కావాలంటే ఇస్తానని, వెంటనే ప్రతిపాదనలు పెట్టాల్సిందిగా ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో సైతం అప్పుడే పుట్టిన బిడ్డల వార్డుకు ఆక్సిజన్ సౌకర్యం అందించే విధంగా మరో ఆక్సిజన్ ప్లాంట్ అక్కడ నెలకొల్పాలని శ్రీ భారత్ ఫార్మా సిబ్బందిని సూచించారు.

## ఘనంగా శ్రీ మహంకాళి ఆలయ 16వ వార్షికోత్సవం

- ముఖ్య అతిథిగా జంపన్న ప్రతాప్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 12:**

కంటోన్మెంట్ బోర్డు ఆరవ వార్డు మహాత్మనగర్ లోని శ్రీ మహంకాళి ఆలయ 16 వ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ హాజరై ఆలయంలో జరిగిన పలు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించి కృపాకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల్యాద్రి, ప్రేమ్ ముదిరాజ్, పోచయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.





## లక్ష బిల్వార్చన మహోత్సవానికి జంపన్నకు ఆహ్వాన పత్రిక

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 13:**

ఈనెల 26న జరగనున్న లక్ష బిల్వార్చన పూజకు హాజరుకావాలని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌కు శ్రీ వీరాంజనేయ శివ పంచాయతన ఆదిత్యాది నవగ్రహ దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను జంపన్న ప్రతాప్ ను కలిసి ఆయనకు అందజేశారు. శ్రావణమాసం పురస్కరించుకొని ఆలయంలో నిత్యం ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించనున్నామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. లక్షబిల్వార్చన పూజ కార్యక్రమాల్లో భాగంగా ఉదయం గణపతి పూజ పుణ్యవచనం, మహాన్యాసకపూర్వ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన మధ్యాహ్నం అలంకరణ మహా నివేదన అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.